పేద ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యం


లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి

కమలాపురం : పేద ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యంగా సీఎం జగనన్న పాలన సాగుతోందని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ దుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డి తెలిపారు. శుక్రవారం కడప నగరంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో కమలాపురం నియోజకవర్గానికి చెందిన 117 మంది లబ్ధిదారులకు రూ.1.36 కోట్ల సీఎంఆర్ఎఫ్ చెక్కులను వారు అందజేసి మాట్లాడారు. ఆరోగ్య శ్రీ పథకం ఉన్నప్పటికి ఏదో కారణం చేత కొంత మంది ఇతర ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకున్న 117 మందికి రూ.1.36 కోట్లు చెక్కులను జగనన్న ఇవ్వడం హర్షణీయం అన్నారు. అలాగే ఆరోగ్య శ్రీ ఆపరేషన్ల తర్వాత కూడా వారికి ఆరోగ్య భరోసా పేరుతో విశ్రాంతి తీసుకున్న రోజులు కూడా నగదు అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. అలాగే జగనన్న ఆరోగ్య సురక్ష పేరుతో రెండు సార్లు రాష్ట్ర వ్యాప్తంగా లక్షల మందికి టెస్టులు చేసి అవసరమైన మందులు పంపిణీ చేయడం చూస్తే పేద ప్రజల ఆరోగ్యం పట్ల జగనన్నకు ఎంత చిత్తశుద్ధి ఉందో తెలుస్తుందన్నారు. గతంలో దేశంలో ఎక్కడా లేని విధంగా ఆరోగ్య శ్రీ పథకాన్ని మహానేత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెడితే దేశమంతా ఏపీ వైపు చూసిందన్నారు. అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్, అప్పటి అమెరికా అధ్యక్షుడు జార్జ్ బుష్ సైతం మహానేతను ప్రశంసించారన్నారు. ఆయన తనయుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తండ్రి కంటే రెండు అడుగులు ముందుకేసి మరింత సౌకర్యంగా వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. వైద్యశాఖలో వేల సంఖ్యలో ఉన్న ఖాళీలను భర్తీ చేసి పేద ప్రజలకు వైద్యసేవలు అందించేందుకు జగనన్న కృషి చేశారన్నారు. ఇంతగా చేస్తున్న జగనన్నను మరోసారి సీఎం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, త్వరలో జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో పొలతల చైర్మన్ నాగమల్లారెడ్డి, చెన్నూరు ఎంపీపీ సురేష్ యాదవ్, రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ శ్రీలక్ష్మీ, కమలాపురం మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

భూమి పూజ

చింతకొమ్మదిన్నె : స్థానిక పోలీస్‌స్టేషన్ వెనక అర్బన్ సెంటర్ నిర్మాణానికి రూ.80 లక్షలతో శుక్రవారం కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి భూమి పూజ చేసి మాట్లాడారు. వైఎస్ జగనన్న ప్రభుత్వంలో ప్రజల ఆరోగ్యం కోసం అనేక హెల్త్ సెంటర్ల నిర్మాణానికి కృషి చేశారన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బండి నిత్యానందరెడ్డి, కార్పొరేటర్లు గుత్తిరెడ్డి చంద్రహాసరెడ్డి, మాజీ మండల కన్వీనర్ గుత్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మండల ఉపాధ్యక్షుడు గజ్జల సుధాకర్‌రెడ్డి, రామలింగారెడ్డి పాల్గొన్నారు.

బీటీ రోడ్డు నిర్మాణానికి..

పెండ్లిమర్రి : మండలంలోని మాచునూరు గ్రామం నుంచి వయా కోనాయపల్లె, చెన్నంరాజుపల్లె గ్రామం నుంచి వెల్లటూరు వరకు రూ.3.50 కోట్లతో బీటీ(తారు)రోడ్డు పనులకు శుక్రవారం మాచునూరు వద్ద ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి భూమిపూజ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, మండల కన్వీనర్ చంద్రారెడ్డి, ఆగ్రో కార్పొరేషన్ డైరెక్టర్ చావలి శివ, సింగల్ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి పాల్గొన్నారు.

క్లుప్తంగా

చిరుధాన్యాలతో ముడి సరుకుల తయారీపై శిక్షణ

కడప అగ్రికల్చర్: చిరుధాన్యాలను ముడిసరుకుగా ఉపయోగించి వ్యాపారాన్ని మెరుగుపరచడంపై ఈ నెల 18, 19 తేదీలలో కృషి విజ్ఞాన కేంద్రంలో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కేవీకే కో ఆర్డినేటర్ వీరయ్య తెలిపారు. సంబంధిత శిక్షణా కార్యక్రమం ఆ రెండు రోజులు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు 98856 68592 ఫోన్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు.

చిరుధాన్యాల ఆహారంతో ఆరోగ్యం


బిస్కెట్ల తయారీపై శిక్షణ తీసుకుంటున్న మహిళలు

కడప అగ్రికల్చర్: చిరుధాన్యాల ఆహారంతో ఆరోగ్యం లభిస్తుందని కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త ప్రశాంతి పేర్కొన్నారు. శుక్రవారం కృషి విజ్ఞాన కేంద్రంలో చిరుధాన్యాలతో బిస్కెట్లు, కేకులు, మిఠాయిలు తయారీపై మహిళలకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాల ఆహారం తీసుకోవడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయన్నారు. చిరుధాన్యాల వినియోగం గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుందన్నారు. మధుమేహం నుండి రక్షిస్తుందని, జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుందన్నారు. అలాగే కాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుందన్నారు. అనంతరం బిస్కెట్లు, జొన్నబిస్కెట్లు, కొర్ర అరిసెలు, సొద్ద బిస్కెట్లు, కొర్ర బిస్కెట్లు తయారీపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

మొల్ల పేరిట తెలుగు అకాడమీ ఏర్పాటు చేయాలి

కడప కల్చరల్ : తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ పేరిట కడప నగరంలో తెలుగు అకాడమీని ఏర్పాటు చేయాలని మొల్ల సాహితీపీఠం అధ్యక్షులు విద్వాన్ గానుగపెంట హనుమంతరావు కోరారు. శుక్రవారం ఆయన జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్‌గౌడ్‌ను కలిసి ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు. దాంతోపాటు గోపవరం మండలానికి మొల్ల మండలంగా నామకరణం చేయాలని కోరారు. ఇంకా పలు అంశాలను వినతిపత్రంలో పేర్కొన్నారు.

రక్తదానం


రక్తదానం చేస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

వైవీయూ: యువత, విద్యార్థులు రక్తదానాన్ని ఒక సామాజిక బాధ్యతగా భావించి ప్రతి ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని వైవీయూ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. రఘునాథరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వైవీయూ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రారంభించిన ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రాణాపాయస్థితిలో ఉన్నవారికి జీవం పోసే మహోన్నత పాత్ర రక్తదాతలదన్నారు. ఫ్యాకల్టీ ఆఫ్ సైన్సెస్ డీన్ ఆచార్య కె. కృష్ణారెడ్డి, ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ డీన్ ఆచార్య తప్పెట రామప్రసాద్‌రెడ్డి మాట్లాడారు. అనంతరం ఆచార్య కె. కృష్ణారెడ్డి, పలువురు ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, సిబ్బంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. ఎన్. వెంకట్రామిరెడ్డి, రిమ్స్‌బ్లడ్ బ్యాంకు వైద్యుడు డా. రాజేంద్ర, హెల్త్‌సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

భూమిపూజ


భూమిపూజ చేస్తున్న టీటీడీ బోర్డు సభ్యులు మాసీమ బాబు

కడప కార్పొరేషన్: కడప నగరంలోని 39వ డివిజన్‌లో సీసీ రోడ్డు, డ్రైనేజీ కాలువ నిర్మాణానికి టీటీడీ బోర్డు సభ్యులు మాసీమ బాబు, డివిజన్ ఇన్‌చార్జి కమాల్‌బాషాలు శుక్రవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో కడప నగరంలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. గత టీడీపీ ప్రభుత్వం నగరాభివృద్ధికి నయాపైసా నిధులు ఇవ్వలేదని తెలిపారు. ఎన్నికల్లో జగనన్నను ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.

18న మృత్యుంజయ హోమం

ప్రొద్దుటూరు కల్చరల్: స్థానిక అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 18న సోమవారం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా మృత్యుంజయ హోమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కొత్తమిద్ద రఘురామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు హోమ కార్యక్రమంలో పాల్గొని స్వామి, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన



మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి బాబాఫకృద్దీన్

వైవీయూ : సేవల్లో నాణ్యత పొందే హక్కు వినియోగదారులకు ఉందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబాఫకృద్దీన్ పేర్కొన్నారు. శుక్రవారం కడప నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాలలో «ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం» నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల రక్షణను ప్రోత్సహించడం, వినియోగదారుల హక్కుల గురించి ప్రపంచ జ్ఞానాన్ని పెంచడం లక్ష్యంగా వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వినియోగదారుల రక్షణ చట్టం–1986 గురించి ఆయన వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. రవీంద్రనాథ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

స్టెప్ ఆధ్వర్యంలో..

కడప నగరంలోని పీఆర్ఆర్ఎం ఫిజియోథెరపీ కళాశాలలో స్టెప్ ఆధ్వర్యంలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టెప్ సీఈఓ సి. సాయిగ్రేస్, లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ ఎం.వి. రమేష్‌రెడ్డి మాట్లాడుతూ వినియోగదారుల హక్కులపై, తూనికలు, కొలతల్లో జరిగే మోసాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

17న నూర్ బాషా దూదేకుల సంఘం సమావేశం

ప్రొద్దుటూరు: స్థానిక కొర్రపాడు రోడ్డులోని పాలిటెక్నిక్ కళాశాల ఎదురుగా ఉన్న రాచమల్లు వారి మైదానంలో ఈ నెల 17న నూర్ బాషా దూదేకుల సంఘం ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం ప్రొద్దుటూరు అధ్యక్షుడు నాగూర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పగిడాల దస్తగిరి తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ నూర్ బాషా దూదేకుల సమస్యలు, వాటి పరిష్కారం కోసం సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి హాజరవుతారని తెలిపారు. నియోజకవర్గంలోని నూర్ బాషా దూదేకుల కులస్తుందరూ సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కోటవీధి రమేష్, కల్లూరు మహ్మద్ రఫి, జూటూరు దస్తగిరి, గూడూరు కమాల్ బాషా, వాటర్ ప్లాంట్ సుభాన్, చిన్న దస్తగిరి, నడింపల్లె బాషా, పగిడాల కిరణ్ పాల్గొన్నారు.

దూరవిద్య అందరికీ దగ్గరవ్వాలి


వైవీయూ డిస్టెన్స్ సెంటర్స్ ప్రతినిధులకు పుస్తకాలను పంపిణీ చేస్తున్న అధికారులు

వైవీయూ : ఉన్నతవిద్యను అభ్యసించాలనుకునే వారికి యోగివేమన విశ్వవిద్యాలయం దూరవిద్యను దగ్గరయ్యేలా చర్యలు చేపట్టిందని వైవీయూ సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఆచార్య కె. కృష్ణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వైవీయూ పరిధిలోని అధ్యయన కేంద్రం ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంబీఏ, ఎంసీఏతో పాటు మరిన్ని డిప్లొమా కోర్సులు, ఉపాధి అవకాశాలు గల కోర్సులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. పీజీ కోర్సులకు స్టడీ మెటీరియల్‌ను నిపుణులైన ప్రొఫెసర్లతో తయారు చేయించామన్నారు. వీటిని చదివి నెట్, సెట్, జేఎల్, డీఎల్ పరీక్షలు ఉత్తీర్ణత కావచ్చని సూచించారు. ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. రఘునాథరెడ్డి మాట్లాడుతూ అభ్యసన సామగ్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ ఆచార్య పుత్తా పద్మ, హ్యూమానిటీస్ డీన్ ఆచార్య తప్పెట రామప్రసాద్‌రెడ్డి, దూరవిద్య ఉప సంచాలకులు డాక్టర్ శ్రీధర్‌బాబు మాట్లాడారు. అనంతరం కొత్త కోర్సులు, పరీక్షలు, అకడమిక్ క్యాలెండర్‌పై చర్చించి, అధ్యయన కేంద్రాలకు సబ్జెక్టు పుస్తకాలను పంపిణీ చేశారు.

విద్యార్థులు ఇష్టంగా చదవాలి


మాట్లాడుతున్న బీసీ వెల్ఫేర్ అధికారిణి జ్యోతి

సిద్దవటం : బీసీ వసతి గృహంలో ఉండి చదువుకునే విద్యార్థులు క్రమశిక్షణతో ఇష్టపడి చదివితే ఉన్నత పదవులు సాధించవచ్చునని అసిస్టెంటు బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ జ్యోతి తెలిపారు. సిద్దవటం మండలంలోని పార్వతీపురంలో ఉన్న బీసీ బాలుర వసతి గృహంలో గురువారం రాత్రి 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం జరిగింది. బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ జ్యోతి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నైతిక విలువలను పెంచుకోవాలన్నారు. 10వ తరగతి విద్యార్థులు ఏకాగ్రతతో చదవి మంచి మార్కులను సాధించాలని సూచించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యాక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎస్‌పీబీవీడీ సభా హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎండీ మధుసూదన్, ఉపాధ్యాయులు, స్థానిక వసతి గృహం అధికారి రాజానాయక్ ఇతర వసతి గృహాల వార్డెన్‌లు ప్రసాద్, యాకోబ్, క్రిష్ణవేణి, రాజబాబు, సుధాకర్‌రెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమం కోసం ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి


2వ వార్డులో ప్రచారం చేస్తున్న డాక్టర్ రమ్యతారెడ్డి

కమలాపురం : జగనన్న ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి కుమార్తె డాక్టర్ రమ్యతారెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం పట్టణంలోని 2వ వార్డు, కృష్ణానగర్ తదితర కాలనీల్లో ఆమె ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో జగనన్న, నియోజకవర్గంలో తన తండ్రి చేపట్టిన అభివృద్ధి–సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. మరింత అభివృద్ధి–సంక్షేమ పథకాల కోసం త్వరలో జరిగే సాధారణ ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డి, పి.రవీంద్రనాథ్‌రెడ్డిలను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఉత్తమారెడ్డి, సుబ్బారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, మహ్మద్ సాదిక్, గఫార్, గయాస్, పుల్లారెడ్డి, గంగాధర్‌రెడ్డి, ఇస్మాయిల్, హిదాయత్, శ్రీనివాసరెడ్డి, చెన్నకేశవరెడ్డి, ఆర్‌వీఎస్ ఆర్, నిఖిల్‌రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, ఇర్ఫాన్, జావీద్, మోనార్క్, జిలానీ, షారుక్ తదితరులు పాల్గొన్నారు.

బెటాలియన్‌లో వైద్య శిబిరం


వైద్య పరీక్షలు చేయించుకుంటున్న కమాండెంట్ రవిశంకర్

సిద్దవటం : ఏపీఎస్పీ 11వ బెటాలియన్‌లో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్టు కమాండెంట్ పి.రవిశంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెటాలియన్‌లోని కల్యాణ మండపంలో కడపకు చెందిన పుష్పగిరి కంటి ఆసుపత్రి, ఓం ఆర్థోపెడిక్ వారిచే కంటిచూపు, కీళ్లు, ఎముకల సమస్యలకు సంబంధించి ఉచిత వైద్య శిబిరం నిర్వహించామన్నారు. ఆప్తాల్మిక్ వైద్యురాలు స్నిగ్ధ, డాక్టర్ ఆనంద్, వైద్య సిబ్బంది బెటాలియన్‌లో ఉన్న పోలీసులు వారి కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు 158 మందికి వైద్య పరీక్షలు జరిపి, మందులను అందజేశారన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ డి.నాగేశ్వరప్ప, అసిస్టెంట్ కమాండెంట్ పీఎన్‌డీ ప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్షయ పట్ల అవగాహన కల్పించాలి

కడప కోటిరెడ్డిసర్కిల్ : క్షయ వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరముందని నగర ప్రముఖులు ప్రసన్నకుమార్ తెలిపారు. శుక్రవారం కడప నగరంలోని వాణి నర్సింగ్ కాలేజీలో క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ క్షయను నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలు పోగొట్టుకోవాల్సి వస్తుందన్నారు. అయితే ఈ వ్యాధి నివారణకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో అత్యుత్తమ వైద్య సేవలు అందించడంతోపాటు చికిత్స సమయంలో ప్రభుత్వం నెలకు 500 రూపాయల చొప్పున పౌష్టికాహారం తీసుకునేందుకు ఆర్థికసాయం అందజేస్తుందన్నారు. రెండు వారాలకు మించి ఎడతెరిపి లేని దగ్గు, సాయంత్రం జ్వరం, దగ్గి నప్పుడు గళ్ళలో రక్తం పడడం, క్రమంగా బరువు తగ్గడంతో పాటు ఆకలి మందగించడం వ్యాధి లక్షణాలుగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరేంద్ర బాబు, బి.సుబ్బారాయుడు, ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోండి


సంబటూరు గ్రామంలో కవాతు నిర్వహిస్తున్న ఎస్ఐ, కేంద్ర బలగాలు

కమలాపురం : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని స్థానిక ఎస్ఐ హృషికేశ్వర్‌రెడ్డి తెలిపారు. జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన సంబటూరు, కోగటం లలో కేంద్ర బలగాలతో ఆయన ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి మాట్లాడారు. ప్రశాంత, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపడతామన్నారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించు కోవాలన్నారు. పోలింగ్ ముగిసే వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణం కల్పిస్తామని ఆయన ప్రజలకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లెలో ..

వీరపునాయునిపల్లె : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఎస్ఐ వెంకటరెడ్డి తెలిపారు. వీరపునాయునిపల్లె, ఉరుటూరు గ్రామాల్లో కేంద్ర బలగాలతో ఆయన కవాతు నిర్వహించారు. ఎన్నికలు రోజు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం రాజకీయ నాయకులు, రౌడీ షీటర్ల ఇల్లలో సోదాలు నిర్వహించారు.

పేదలకు డీకేటీ పట్టాల పంపిణీ

వీరపునాయునిపల్లె : మండలంలోని భూమి లేని నిరుపేదలకు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో డీకేటీ పట్టాలను ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి పంపిణీ చేసి మాట్లాడారు. భూమిలేని ప్రతి ఒక్కరికి భూమి పంపిణీ చేయాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. మొదటి విడతలో 268 మందికి పట్టాలు అందించామన్నారు. రెండవ విడతలో మరి కొంతమందికి అందించామన్నారు. ఆర్ఐ భగీధర్‌రెడ్డి మాట్లాడుతూ కీర్తిపల్లె 3, కొమ్మద్ది 87, ఎస్.పాలగిరి 13, అనిమెల 19, అలిదెన 6, మొయిళ్లచెరువు 26, ఉరుటూరు 26, వెల్దుర్తి 9, తలపనూరు 4, ఎన్.పాలగిరి 70, పల్లివారిపల్లె ముగ్గురికి పట్టాలు అందించినట్లు తెలిపారు. వీరికి పంపిణీ చేసిన భూమి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రఘునాథ్‌రెడ్డి, వీఆర్ఓ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గీతాంజలి ఆత్మకు శాంతి కలగాలి


పులివెందులలో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పులివెందుల టౌన్ : టీడీపీ, జనసేన అల్లరిమూకల దాష్టీకానికి బలైన ఆడబిడ్డ గీతాంజలి ఆత్మకు శాంతి చేకూరాలని, ఆత్మహత్యకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ తెలిపారు. శుక్రవారం పట్టణంలో వైఎస్సార్ సర్కిల్‌లో వైఎస్సార్‌సీపీ నాయకులు, మహిళా నాయకులతో కలిసి కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శించారు. కార్యక్రమంలో సివిల్‌సప్లై రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జిలు చంద్రమౌళి, పార్నపల్లి కిశోర్, కోఆప్షన్ మెంబర్ చంద్రమౌళి, కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి కోసం ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి

– ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి


వీరపునాయునిపల్లెలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి, నాయకులు

వీరపునాయునిపల్లె: రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటెయ్యాలని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కదిరేపల్లె, యు రాజుపాలెం, తాటిమాకులపల్లె గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రస్తుతం అందిస్తున్న సంక్షేమ పథకాలే కాకుండా మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే సీఎం వైఎస్ జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే సాధ్యమవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, కమలాపురం మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రేపు బండలాగుడు పోటీలు

చింతకొమ్మదిన్నె : తాడిగొట్ల సమీపంలోని స్పిన్నింగ్ వద్దనున్న చిన్నపల్లె యోగిశ్రీ నరసింహ్మస్వామి 216 ఆరాధన మహోత్సవం సందర్భంగా ఆదివారం బండలాగుడు పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త గోసుల మునిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి బహుమతి రూ.70 వేలు, రెండవ బహుమతి రూ.50 వేలు, మూడవ బహుమతి రూ.30 వేలు, నాల్గవ బహుమతి రూ.20 వేలు, ఐదవ బహుమతి రూ.15 వేలు, ఆరవ బహుమతి రూ.10 వేలు ఉంటాయన్నారు.

పగిలిపోయిన పైపులైన్


రామాంజనేయపురంలో ఏటీఎం సమీపంలో పైపులైన్ లీకేజీ వల్ల వృథా అవుతున్న నీరు

కడప కార్పొరేషన్: కడప నగరంలోని 3వ డివిజన్ రామాంజనేయపురంలో ఏటీఎం సమీపంలో మద్రాసు రోడ్డు పక్కన తాగునీటి పైపులైన్ పగిలిపోయింది. ఓ ఖాళీ జాగాలో టిప్పర్లతో మట్టితోలే క్రమంలో ఈ పైపులైన్ పగిలిపోయినట్లు తెలుస్తోంది. దీంతో నాలుగు రోజులుగా తాగునీరు రోడ్డుపై వృథాగా ప్రవహిస్తోంది. అసలే వేసవి కాలం... ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాల్సిన ఈ తరుణంలో ఇలా తాగునీటి వృథా చేయడం పట్ల విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు స్పందించి పైపులైన్‌కు మరమ్మతులు చేయాలని పలువురు కోరుతున్నారు.

వెల్లాల హుండీ ఆదాయం రూ.9.73 లక్షలు


హుండీలను లెక్కిస్తున్న భక్తులు

రాజుపాళెం: మండలంలోని వెల్లాల పుణ్యక్షేత్రం శ్రీచెన్నకేశవ, సంజీవరాయ, భీమ లింగేశ్వరస్వాముల ఆలయాల్లోని హుండీలను శుక్రవారం లెక్కించారు. ఆలయ చైర్మన్ బుక్కసముద్రం జగీశ్వరరెడ్డి, ఈఓ బీవీ నరసయ్య ఆధ్వర్యంలో హుండీలను లెక్కించారు. 5 నెలల 27 రోజులకు రూ.9,73,227 ఆదాయం సమకూరిందని తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ పర్యవేక్షణ అధికారి ఎం.మారుతిప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు బీరం వెంకటరామిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బాల నాగిరెడ్డి, అర్చకులు మాధవాచార్యులు, శేషాచార్యులు, పవన్, సురేంద్ర, సీనియర్ అసిస్టెంట్ రామ్మోహన్, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

చాపాడు: స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో 2024–25 విద్యా సంవత్సరంలో ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మీ తెలిపారు. 6వ తరగతి, ఇంటర్మీడియట్ ఫస్టియర్, 7, 8, 9వ తరగతులలో మిగిలిపోయిన సీట్లకు ఈ నెల 11వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనాధలు, బడి బయట ఉన్న, బడి మానేసిన పేద విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీపీఎల్ కుటుంబాలకు చెందిన బాలికల ప్రాధాన్యత ఇస్తామన్నారు. విద్యార్థి, వారి తల్లిదండ్రుల ఆధార్, రేషన్‌కార్డు, ఆధాయ, కుల ధ్రువీకరణ పత్రాలు, పూర్వపు పాఠశాల తరగతి వివరాలు, విద్యార్థి పాస్‌పోర్ట్ సైజు ఫొటో అందజేయాలన్నారు. ఏపీకేజీబీవీ.ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

వైఎస్సార్‌సీపీ ఐటీ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా సురేష్‌రెడ్డి

కడప కార్పొరేషన్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్ జిల్లాకు చెందిన పల్లా సురేష్‌రెడ్డిని రాష్ట్ర ఐటీ విభాగం కార్యదర్శిగా నియమిస్తూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది.

అరుణాచలానికి ప్రత్యేక బస్సులు

మైదుకూరు: హోలీ పౌర్ణమి సందర్భంగా తమిళనాడులోని అరుణాచలం క్షేత్రానికి ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్టు మైదుకూరు ఆర్టీసీ డిపో మేనేజర్ కె.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 23వ తేదీన ఉదయం 6 గంటలకు సూపర్ లగ్జరీ బస్సు బయల్దేరి కాణిపాకం, వేలూరు గోల్డెన్ టెంపుల్ సందర్శించుకుని రాత్రికి అరుణాచలంలో బస చేయనున్నట్టు డీఎం పేర్కొన్నారు. 24న అరుణాచలంలో గిరి ప్రదర్శన చేసి, అరుణాచలేశ్వరుని దర్శించుకుని అదే రోజు రాత్రి బయల్దేరి మైదుకూరుకు చేరుకుంటుందని వివరించారు. 23న సాయంత్రం కూడా మరొక సూపర్ లగ్జరీ బస్సు బయల్దేరి 24న గిరి ప్రదర్శన, స్వామివారి దర్శనం అనంతరం రాత్రి తిరిగి మైదుకూరుకు బయల్దేరుతుందని తెలిపారు. 23న ఉదయం బయల్దేరే బస్సు చార్జీ రూ.1450, సాయంత్రం బస్సుకు చార్జీ రూ.1100గా నిర్ణయించినట్టు తెలిపారు. ఆన్‌లైన్ బుకింగ్ రిజర్వేషన్ కోసం 9885448199 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

రేషన్ బియ్యం పట్టివేత

చెన్నూరు : స్థానిక వనం వీధిలో శుక్రవారం రాత్రి విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించి కాటంవీర బ్రహ్మయ్యను అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి 60 బస్తాల రేషన్ బియ్యంను స్వాధీనం చేసుకుని చెన్నూరు పోలీస్‌స్టేషన్‌లో అప్పగించామన్నారు. కాటంవీర బ్రహ్మయ్యపై క్రిమినల్ కేసు నమోదు చేశామన్నారు.